www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 239 | మంగళవారం | 28- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### 4 వ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు



3

# ప్రజా ప్రభుత్వం రికార్డు



- ఒకే రోజున నాలుగు పథకాలు
- మొత్తం 6,87,677 మంది లబ్ధిదారులు
- 4.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా
- రైతులతో పాటు కూలీలు, గూడు లేని పేదలకు లబ్ధి
- రైతులు, కూలీల ఖాతాలకు రూ.579 కోట్లు విడుదల
- పదేండ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులకు మోక్షం

తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ

2

## గుంతలోకి దూసుకెళ్లి బోల్తాపడిన ఆర్మీ వాహనం

– నలుగురు జవాన్లకు గాయాలు



తొలిఅడుగు, శ్రీనగర్: జవాన్లతో వెళ్తున్న ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు నుంచి జారి గుంతలోకి దూసుకెళ్లింది. ఆ వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనికులు గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని

2

## అమెజాన్ గిఫ్ట్ కార్డు సమస్యపై స్పందించిన పవన్ కల్యాణ్



తొలిఅడుగు, అమరావతి : అమెజాన్ గిఫ్ట్ కార్డు సమస్యపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. అమెజాన్ గిఫ్ట్ కార్డ్‌లో డబ్బును ఉంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మీ కార్డ్ లేదా యూపీఐ సమాచారాన్ని నమోదు, లావాదేవీలు సరి చూసుకోవాలని అన్నారు. గడువు ముగిసిన బహుమతి కార్డ్ నుంచి బ్యాలెన్స్‌ను రికవరీ చేసేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా కస్టమర్ సేవను సంప్రదించాలని సలహా ఇచ్చారు. వారికి పరిస్థితి వివరించి,

2

## కేటీఆర్‌కు ఆవేశమెక్కువ
# ఆలోచన తక్కువ

తొలిఅడుగు, హైదరాబాద్ : పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కేటీఆర్ ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు. కొత్త పథకాలను కేవలం ఒక్క గ్రామా నికే పరిమితం చేసినట్లుగా కేటీఆర్ భ్రమలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. గణతంత్ర

2



## సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ట్విస్ట్..!

– బెంగాల్ మహిళను అరెస్ట్ చేసిన ముంబయి పోలీసులు..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకున్నది. ఈ కేసులో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళను ముంబయి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ముంబయిలో గతంలో అరెస్టు చేసిన బంగ్లాదేశ్ జాతీయుడు ఉపయోగించిన సిమ్ సదరు మహిళ పేరుపై

2

### బాధితుల సంఖ్య 101
## సిండ్రోమ్‌తో ఒకరి మృతి



తొలిఅడుగు, ముంబయి : మహారాష్ట్రలో గిలియన్ బారె సిండ్రోమ్ (జిబిఎస్) బాధితుడు ఒకరు చనిపోయారు. మృతికి కారణంపై ఇంకా స్పష్టత రానప్పటికీ వైద్యులు మాత్రం జిబిఎస్ వల్లే మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. రాష్ట్రం లో జిబిఎస్ బాధితుల సంఖ్య 101కి చేరింది. వారిలో

2

## సరస్వతీ నదీ పుష్కరాలకు ఏర్పాట్లు పూర్తి చేయండి


తొలిఅడుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ యేడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కరాలకు రూ. 25 కోట్లు మంజూరు చేసినందుగాను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా

2



## మహారాష్ట్రలో విజృంభిస్తున్న గుల్లెయిన్ బారే సిండ్రోమ్..!

– పుణేలో వందకుపైగా బాధితులు..!



తొలిఅడుగు, మహారాష్ట్ర : గుల్లెయిన్ బారే సిండ్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోదైనట్లుగా తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణించినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సిండ్రోమ్ బారినపడుతున్న రోగుల

2

## జగన్‌కు బిగ్ రిలీఫ్



తొలిఅడుగు, అమరావతి : ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట దక్కింది. వైఎస్ జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని, ఆయనపై ఉన్న అక్రమాస్తుల కేసులను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు గతంలో వేసిన పిటిషన్‌ను

2

## గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతోంది

తొలిఅడుగు, అమరావతి : గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతోందని మంత్రి లోకేష్ తెలిపారు. 7 నెలల్లో రూ. 6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చామని తెలియజేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లోనూ ఎన్డిఎ కూటమి గెలవాల్సి ఉందని జోస్యం చెప్పారు. దావోస్ కు జ్యూరిచ్ కు మధ్య తేడా రోజాకు తెలియదని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్ అంటే చాలు వైసిపి నాయకులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. విశాఖలో 90 రోజుల్లో టిసిఎస్ ఏర్పాటు చేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.



## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం



తొలిఅడుగు, న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు

2

# గుంతలోకి దూసుకెళ్లి బోల్తాపడిన ఆర్మీ వాహనం

మొదటిపేజీ తరువాయి సంఘటన జరిగింది. సోమవారం సుంజియాన్ ప్రాంతంలోని గంతర్ మోర్ వద్ద ఆర్మీ వాహనం అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడి బోల్తాకొట్టింది. స్థానిక ప్రజల సహాయంతో సహాయక చర్యలు చేపట్టినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. గాయపడిన నలుగురు సైనికులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. కాగా, గత రెండు నెలలుగా జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. గత ఏడాది డిసెంబర్ 24న ఒక ఆర్మీ వాహనం అదుపుతప్పింది. లోతైన లోయలో అది పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురైన మరికొన్ని సంఘటనలు కూడా ఇటీవల జరిగాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదాలపై ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ట్విస్ట్..!

మొదటిపేజీ తరువాయి పోలీసుల దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో బెంగాల్‌లోని నదియా జిల్లాలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆ తర్వాత సదరు మహిళను అరెస్టు చేశారు. ఆదివారం బెంగాల్‌కు చేరుకున్న పోలీసులు.. సోమవారం అరెస్టు చేశారు. ఖుఖుమోని జహంగీర్ షేక్‌గా మహిళను గుర్తించగా.. భారత్‌లోకి అక్రమంగా చొరబడిన బంగ్లాదేశీయుడు షరీఫుల్ ఫకీర్‌తో సంబంధాలు ఉన్నట్లుగా పోలీసుల దర్యాప్తులో తేలింది. సైఫ్ అలీఖాన్‌పై ఈ నెల 16న దాడిన జరిగిన విషయం తెలిసిందే. దాంతో ఆయనను కుటుంబీకులు లీలావతి ఆసుపత్రికి తరలించగా.. చికిత్స తీసుకున్నారు. ప్రస్తుతం కోలుకోవడంతో ఆయన ఇంటికి చేరుకున్నారు. సైఫ్ దాడి కేసులో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు.

# మహారాష్ట్రలో విజృంభిస్తున్న గుల్లెయిన్ బారే సింద్రోమ్..!

మొదటిపేజీ తరువాయి సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సింద్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు.

**పుణేలో పెరుగుతున్న రోగులు..**

ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సింద్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పూణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి.

**జీబీఎస్ అంటే ఏంటీ?**

గుల్లెయిన్ బారే సింద్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు

# కేటీఆర్ కు ఆలోచన తక్కువ

దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయ వంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛన ంగా మొదలు పెట్టి....ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపో తే ఏలా అని ప్రశ్నించా రు. అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్షమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడి గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికి అందడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఆవేశమెక్కువ..ఆలోచన తక్కువ అని ఎద్దెవ చేసారు. బీఆర్ఎస్ లాగా ఎన్నికల లబ్ది కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజ న కుటుంబాలకు ముడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళిత బం ధు, బీసీలకు బీసీ బంధు, మైనారిటీలకు మైనారిటి బంధు హమీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సీఎం కేవలం చింతమడకకే సీఎం అయినట్లు వ్యవహరించి..ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండిపడ్డారు.

# వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

మొదటిపేజీ తరువాయి సంయుక్త పార్లమెంటరీ కమిటీ పలు సవరణలతో బిల్లుకు సోమవారంనాడు ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు.

"మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి" అని జగదాంబిక పాల్ తెలిపారు.

**విపక్షాలు అసంతృప్తి**

కాగా, కమిటీలో ఎన్డీయే సూచించిన మార్పులకు ఆమోదం లభించడం, తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. "మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధివిధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం" అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు తీసుకు వస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

# ప్రజా ప్రభుత్వం రికార్డు

మొదటిపేజీ తరువాయి ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది.

మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి.

తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

# సరస్వతీ నదీ పుష్కరాలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



# మహారాష్ట్రలో కొత్త సింద్రోమ్‌తో ఒకరి మృతి

మొదటిపేజీ తరువాయి వారిలో 16 మందికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్న ఆ జిబిఎస్‌కు సంబంధించి వైద్యులు పలు కీలక విషయాలు వెల్లడించారు. సాధారణంగా శరీరంలోకి ప్రవేశించిన ఇన్ఫెక్షన్ కారక క్రిములకు బదులు నరాలపై దాడి చేస్తుందని,ఇది చాలా అరుదుగా జరుగుదుందని వారు తెలిపారు. జిబిఎస్ బారిన పడినవారిలో తిమ్మిర్లు, కండరాలు బలహీనంగా మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వారు తెలియజేశారు.కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వల్ల డయేరియా వస్తుందనేది విదితమే. దీనికి కారణం కలుషిత ఆహారం ద్వారా శరీరంలోకి చేరే కాంపిలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా అని నిపుణులు చెబుతున్నారు. తాజా జిబిఎస్ కేసులకు కూడా ఇదే బ్యాక్టీరియా కారణమని వైద్య నిపుణులు అనుమానిస్తున్నారు. ఈ ఇన్ఫెక్షన్ విషయంలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ చేసే పొరపాటే జిబిఎస్‌కు దారి తీస్తుందని, ప్రతి వెయ్యి మందిలో కేవలం ఒకరికి ఈ పరిస్థితి ఎదురవుతుందని వారు తెలిపారు. ఈ సింద్రోమ్ బాధితుల్లో డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు మొదలైన లక్షణాలు కనిపిస్తాయని వారు చెప్పారు.అంటువ్యాధి కాదుజిబిఎస్ అంటువ్యాధి కాదని, ఒకరి నుంచి మరొకరికి సోకదని వైద్యులు స్పష్టం చేశారు.జిబిఎస్ బాధితులకె సరైన చికిత్స అందిస్తే కోలుకుంటారని వారు ధైర్యం చెప్పారు. సుమారు 80 శాతం మంది బాధితులు చికిత్స అనంతరం ఆరు మాసాల్లో కోలుకుంటారని వారు తెలిపారు. కొందరిలో మాత్రంఏడాది వరకు ప్రభావం కనిపిస్తుందని వారు చెప్పారు. అయితే, చికిత్స చాలా ఖరీదైందని అధికారులు తెలిపారు. చికిత్సలో భాగంగా రోగికి ఇచ్చే ఇమ్యునోగ్లోబిన్ ఇంజెక్షన్ ధర ఒక్కొక్కటి వేలల్లో ఉంటుందని వారు సూచించారు. ఈ నేపథ్యంలో జిబిఎస్ బాధితులకు ఉచిత వైద్యం అందిస్తామని మహారాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి అజిత్ పవార్ వెల్లడించారు.

# స్పందించిన పవన్ కల్యాణ్

సంక్లిష్టమైన ప్రక్రియ ద్వారా వెళ్లాలని అన్నారు. ఉపయోగించని బ్యాలెన్స్‌ను సోర్స్ ఖాతాకు లేదా లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాకు ఎందుకు బదిలీ చేయకూడదని అన్నారు. ఇలా చేస్తే సమయాన్ని ఆదా చేయడంతో పాటు, వినియోగదారులు వారి గిఫ్ట్ కార్డ్ వోచర్ డబ్బులు కోల్పోకుండా నిరోధిస్తుందని సూచించారు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు తప్పనిసరిగా సరళత, పారదర్శకతంగా ఈక్విటీని ప్రోత్సహించాలని సూచించారు. మిలియన్ల మంది వినియోగదారుల్లో ఈ విధానం నమ్మకాన్ని పెంచుతుందని తెలిపారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్యకు సులభమైన పరిష్కారాన్ని అమెజాన్ అన్వేషించాలని పవన్ కల్యాణ్ కోరారు.

# జగన్‌కు బిగ్ రిలీఫ్

సర్వోన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే.. ఈ కేసుకు కూడా వర్తిస్తుందని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రాతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. జగన్మోహన్ రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలంటూ రఘురామ కృష్ణంరాజు ఇటీవల సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. దానిపై సోమవారం నాడు జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర మిశ్రాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ.. మాజీ సీఎంపై నమోదైన కేసుల విచారణ జరగకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక


# 4 వ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు

**– ఎంపీ. చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించాలి**




తొలిఅడుగు, జనగాం, జనవరి 27 : వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పొత్తుకునూరు ఉపేందర్ జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు సోమవారం 4వ రోజు ప్రారంభించి నా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్ దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజల పట్ల స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణం సభ్యులు కళ్యాణం లింగం బూడిది ప్రశాంత్ – ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు. దీక్షలు కూర్చున్నవారు. బోట్ల ఎలేంద్ర తాంద్ర సునీత గుంటి పెళ్లి సబిత శ్యామల నరసయ్య వసంత నీలిమ పద్మ కుమారి మమత ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ అపార్ కార్డు తప్పనిసరి : ఎం.ఈ.ఓ పోతు ప్రభాకర్



తొలిఅడుగు, ధర్మారం, జనవరి 27 : దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ – అపార్) గుర్తింపు కార్డు తప్పనిసరి అని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ధర్మారం మండలం నందిమేడారంలో గల బాలురు మరియు బాలికల గురుకుల పాఠశాలల్లో అపార్ జనరేషన్ కు సంబందించి నమోదుకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసి అపార్ ఐ.డి జనరేషన్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా ఆదిగమించాలో సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలు తమ తమ విద్యార్థులకు అపార్ ఐ.డి లను త్వరిత గతిన జనరేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. 'వన్ నేషన్– వన్ ఐడీ' పేరుతో పన్నెండు అంకెలుండే ఈ కార్డులు ప్రతీ విద్యార్థికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గురుకులాల ప్రిన్సిపల్స్ యుగేంద్ర లక్ష్మి,విద్యాసాగర్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ కుమార స్వామి బోధన, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మానకొండూర్ ఎంఎల్ఏ.



తొలి అడుగు, ఇల్లంతకుంట, జమవరి 27 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో 1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే రహదారులే కీలకమని ఈ సందర్భంగా చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, , పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి,పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి,రజనీకాంత్, అంతగిరి, మరియు సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శతాబ్దాల పోరాటానికి దక్కిన గౌరవం

**– ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి. రాజు మాదిగ**



తొలి అడుగు, : శతాబ్దాల పోరాటానికి దక్కిన గౌరవం ఓవైపు ఎస్సీ వర్గీకరణ ప్రధాన ఎజెండగా ఉద్యమిస్తూనే దిహ్యాంగులు. వితంతు .ఒంటరి మహిళలకు పింఛన్ .రేషన్ బియ్యం కోటా పెంపు గుండె జబ్బు పిల్లలకు ఆపరేషన్ ఆరోగ్యశ్రీ పథకం అమలు అనేక సామాజిక ఉద్యమాలకు కృష్ణ మాదిగ అనేక పోరాటాలు చేశారు. ఈ సందర్భంగా ఎం ఎస్ పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి. రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు కేంద్ర అత్యున్నత పద్మశ్రీ అవార్డు దక్కడం యావత్తు మాదిగ జాతికి దక్కిన గౌరమని అన్నారు.

# చదువుతోనే సమాజ పురోభివృద్ధి, గౌరవం.

**– మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**



తొలి అడుగు, ఇల్లంతకుంట, జనవరి 27 : చదువుతోనే సమాజంలో విలువ గౌరవం పెరుగుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినులకు అన్ లైన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థినులకు విద్యాబోధన చేసి సమర్థత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు.

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న ఎ.పి.ఈ.పి.డి.సి.యల్ ఎ.ఈ శేష సాయి



తొలి అడుగు, పరవాడ, జనవరి 27 : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అనకాపల్లి జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ఉత్తమ సేవా పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ఆదివారం మండల కేంద్రంలోని పరవాడ ఎ పి ఈ పి డి సి యల్ ఎ.ఈ గా విధులు నిర్వహిస్తున్న శేష సాయి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. అనకాపల్లి జిల్లా సుపరింటెంట్ ఆఫ్ ఇంజినీర్ జి.ప్రసాద్, అనకాపల్లి డి.ఈ కె.రాజ్ శేఖర్ సమక్షంలో మండలంలో విద్యుత్ శాఖ కు సంబంధించి విశిష్ట సేవలను మెచ్చి వారి సర్కిల్ ఆఫీస్ లో ఎస్.ఈ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని శేష సాయి కు ఇస్తూ అభినందించారు. పురస్కారం అందుకున్న శేష సాయి ను పలువురు ఈ సందర్భంగా అభినందన తెలుపుతూ శు

# ఎస్ఎఫ్ఐ 4వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ.



తొలి అడుగు, ఇల్లంతకుంట, జనవరి 27 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఫిబ్రవరి 5,6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభల కరపత్రాలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు.వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని మండలంలోని గురుకుల పాఠశాలకు పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి, కేజీబీవీ పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఎస్ సి హాస్టల్ కి పక్క భవనం ఏర్పాటు చెయ్యాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా, మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు, తీర్మానాలు రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి నాలుగవ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి మహా సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బట్టి హరికృష్ణ, పున్ని పవన్, కళాశాల విద్యార్థులు అభిషేక్, సన, రుచిత, అక్షయ్, ఉదయ్, త్రిష, మహేశ్వరి, దివ్య, వర్షిణి, శ్రీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు.




తొలి అడుగు, పరవాడ, జనవరి 27 : అనకాపల్లి జిల్లా పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆట పాటలతో వేడుకగా సంబరాలు చేసుకొన్నారు. ఇందుకు పునాది అయినా ప్రాథమిక హక్కులు, మన రాజ్యాంగం గురించి ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి వివరిస్తూ భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన రోజు మనకు ముఖ్యమైన రోజు గా అభివర్ణించారు. రాజ్యాంగ స్ఫూర్తి తో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు కలిసి ఉండాలని విద్యార్థులకు హితావుపలికారు. కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూవ గళం ప్రజల్లో చైతన్య దీపికని వెలిగించింది



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 27 :యూవ గళం పాదయాత్రలో ప్రజల్లో చైతన్య దీపికను ను వెలిగించింది. అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసర శ్యామ్ చంద్రశేఖర్ అన్నారు. జంగారెడ్డిగూడెం మండల టిడిపి అధ్యక్షుడు సాయన సత్యనారాయణ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు ఆధ్వర్యంలో అలపాటి రాము పర్యవేక్షణలో యువగలం పాదయాత్ర మొదలుపెట్టి నేటికి రెండు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో వేగవరం లో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర రాక్షస పాలనలో మగ్గిపోతున్న లక్షలాది మందిలో చైతన్యం తీసుకువచ్చింది. అని ఉమ్మడి 11 జిల్లాలు జిల్లాల్లో 97 నియోజకవర్గాల్లో 2097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశారని, ఇది ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను సంచలనం అయిందని, ఎన్నో ప్రశ్నలకు సమాధానం అయిందని పేర్కొన్నారు. లోకేష్ నాయకత్వంలో కోటి 52,000 సభ్యత్వాలు పూర్తి అయ్యాయని అన్నారు. అనంతరం సాయల సత్యనారాయణ మాట్లాడుతూ లోకేష్ తన పుట్టినరోజు కూడా చేసుకోకుండా రాష్ట్ర అభివృద్ధికి దావోస్లో పెట్టుబడుల కోసం పనిచేశారని ఆయన నాయకత్వంలో పార్టీ మరో 40 ఏళ్ల పాటు అద్భుత విజయాలు అందుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రకాలువ ప్రాజెక్టు చైర్మన్ వందనపు రమణ, జనసేన గ్రామ అధ్యక్షుడు అని శెట్టి శ్రీనివాస్, సర్పంచ్ లక్క బత్తుల నాగరాజు, బందారు వెంకటరావు, తాళ్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు వినతిపత్రం అందజేసిన దళిత నాయకులు



తొలి అడుగు, పరవాడ, జనవరి 27 : అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ పర్యటనలో లో భాగంగా ముత్యాలమ్మపాలెం పంచాయతీ సమ్మంగిపాలెం గ్రామానికి చెందిన దళిత నాయకులు మరియు గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్వర్యంలో సమ్మంగిపాలెం గ్రామంలో ఎస్సీలకు కళ్యాణమండపం నిర్మించాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు వినతిపత్రాన్ని అందజేశారు. దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మంగిపాలెం దళిత నాయకులు సమ్మంగి సోమేశ్వరరావు ,కణితి చినసోమేశ్వరరావు,సమ్మంగి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సమాజ అభివృద్ధిలో ముందడుగు

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 27 : మానవ సమాజ అభివృద్ధిలో ముందడుగు బల్బును కనుగొనడం అని ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి కె.వి రమణ అన్నారు. అమెరికాకు చెందిన థామస్ ఆల్వా ఎడిషన్ బల్బును కనుగొన్న జనవరి 27న పురస్కరించుకొని సోమవారం జంగారెడ్డిగూడెం ధర్మన్న స్మారక భవనం వద్ద జంగారెడ్డిగూడెం ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాలిన ధర్మరాజు అధ్యక్షతన జరిగిన సభలో యూనియన్ జనరల్ సెక్రెటరీ బాలిన ధర్మరాజు మాట్లాడుతూ 1880లో అమెరికాకు చెందిన థామస్ ఆల్వా ఎడిషన్ బల్బును కనుగొని పేటెంట్ పొందారని అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని ఎలక్ట్రిక్ పరికరాల అభివృద్ధి చెంది ప్రపంచానికి దేశానికి వెలుగునిస్తున్నాయని అన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ టు యు రాష్ట్ర కోశాధికారి కె.వి రమణ మాట్లాడుతూ మానవ సమాజంలో థామస్ హల్వా ఎడిషన్ బల్బును కనుగొన్న తర్వాత మనిషి జీవన విధానం అభివృద్ధిలో చాలా వేగంగా ముందుకు వచ్చిందని ఇది మానవ సమాజంలో ఒక కీలకమైన దశ అని అన్నారు. లక్షల కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద పెద్ద సూర్యగ్రహాలు నక్షత్రాలు లాగా మనకు ఎలా కనబడుతున్నాయో అంతరిక్షం నుండి భూమిని చీకటి సమయంలో చూసిన అదే వెలుగు కనబడుతుందని దానికి కారణం భూమి పైన చేసే ఎలక్ట్రికల్ వర్కర్స్ త్యాగాల వల్ల వచ్చే ఏలుగు అన్నారు. ప్రపంచానికి ఎలక్ట్రికల్ వర్కర్స్ కి సరైన భద్రత కలిగిన జీవితం లేదని అన్నారు. నిత్యం అపాయాలతో నిండుకున్న ఎలక్ట్రికల్ వర్కర్ జీవితం ఎప్పుడు ఏమవుతుందో తెలియని అగుమ్యాగోచరంగా ఉందని పనులు సరిగా లేకుండా కుటుంబ జీవన విధానాలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఎలక్ట్రికల్ వర్కర్స్ కు ఏర్పడిందని అన్నారు. ఎలక్ట్రిక్ వర్కర్స్ అందరి కరెక్షన్ కోసం ప్రభుత్వాలు ఇన్సూరెన్స్ కట్టాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని వారు ప్రమాదంలో చనిపోతే కుటుంబాన్ని పూర్తిగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి భద్రత పెరిగే విధంగా పనులు పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను రమణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తరిపిరెడ్డి కృష్ణ, ఎరుపండి వీర్రాజు, వనపర్ల నవీన్, మానేపల్లి రామారావు, బి రవి భాస్కర్, ఎం మధు, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి ఎం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.టి.పి.సి సింహాద్రి ఆధ్వర్యంలో ముత్యాలమ్మపాలెం ఉచిత వైద్య శిబిరం

తొలి అడుగు, పరవాడ, జనవరి 27: అనకాపల్లి జిల్లా పరవాడ ఎన్. టి.పి.సి సింహాద్రి సి.ఎస్.ఆర్ కార్యక్రమాల లో భాగంగా సోమవారం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీ లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, సి.జి.ఎం సమీర్ శర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో జాలారిపేట, వెంకటపతిపాలెం, దలాయిపాలెం, ముత్యాలమ్మపాలెం మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన నివాసితుల ఆరోగ్య సంరక్షణ అవసరాలు, అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చేసింది. ఈ యొక్క శిబిరంలో 336 మంది లబ్ధిదారులు సంప్రదింపులు మరియు చికిత్సలను పొందారు. ఇందులో శిశువైద్యులు, ఆర్థోపెడిక్స్, గైనకాలజిస్టులు, జనరల్ ఫిజిషియన్లు మరియు డెర్మటాలజిస్ట్లతో సహా ప్రత్యేక బృందం వైద్య సేవలు అందించారు. ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం మరియు శ్రేయస్సును పెంపొందించడం ద్వారా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎన్.టి.పి.సి సింహాద్రి కొనసాగుతున్న ప్రయత్నాలను ఈ వైద్య శిబిరం ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మహాపాత్ర డి.జి.ఎం హెచ్.ఆర్, కె.పి రావు హెచ్.ఆర్ మేనేజర్, ఎస్.పి సింగ్ ఎగ్జిక్యూటివ్ సి.ఎస్.ఆర్ హెచ్.ఆర్, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి, హెల్పజ్ ఇండియా ప్రతినిధులు, ఎన్.టి.పి.సి సీనియర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

అరుణోదయం వైపు అడుగులు

అభివృద్ధి చెందిన దేశమైన ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష గ్రూపు అతిపెద్ద సమూహంగా ఎన్నికైంది. భారతదేశం చుట్టూ కొత్తగాలి వీస్తోంది. బంగ్లాదేశ్‌లో ప్రజావ్యతిరేక పాలకులను ప్రజలు దేశం నుంచే తరిమేశారు. ఉద్యమాలతో అట్టుడికిన శ్రీలంక ఎర్రజెండాకు పట్టం కట్టింది. దశాబ్దకాలానికి పైగా నేపాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం నడుస్తున్నది. దక్షిణ అమెరికా పరిణామాలు తెలిసినవే. అంతర్జాతీయ వాణిజ్యంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న అమెరికాను దాటి చైనా మొదటి స్థానంలో నిలిచింది. ఈ గాలుల ప్రభావం భారత దేశం మీద పడకుండా ఉంటుందా? అనే ఆందోళన పాలకవర్గాల్లో మొదలైంది. అందుకేనేమో ప్రశ్నించే ప్రజల ఆందోళనల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. పదకొండేండ్లుగా కేంద్రంలో బీజేపీ పాలన చూస్తున్నారు జనం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు ఏడాదిగా మరోసారి గమనిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ పాలనను రుచి చూశారు. జెండాల రంగులు, పార్టీల పేర్లు వేరైనా విధానాలొక్కటే కదా! తెలుగురాష్ట్రాల్లో ఎర్రజెండా వారసత్వం ఇంకా ప్రజలు మరచిపోలేదు. తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే అటు ఆంధ్ర ప్రాంతం లోగానీ, ఇటు తెలంగాణ అసెంబ్లీలో గానీ కమ్యూనిస్టులకు గణనీయమైన సంఖ్యలో పట్టంగట్టారు. అటు జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర, ఇటు తెలంగాణలో దొరల పాలనకు, రాచరికానికి వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాటు ఇందుకు పునాదులు వేసింది. ఈ పోరాటాల్లో ఇరువైపులా సరిహద్దు జిల్లాల ప్రజల పరస్పర సహకారం చరిత్రలో మరవలేనిది. పాలకవర్గాలు కూడా ఇది మర్చిపోరు కదా. అందుకే వారి మదిలో ఏదో ఒక మూల ఆందోళన వెన్నాడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయి. గత అర్ధ శతాబ్ద కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ప్రస్తుత తెలంగాణలో గానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులు అనేకం జరిగాయి. పెట్టుబడిదారీ విధానం బలపడింది. వ్యాపార ధోరణులు విస్తరించాయి. సరళీకృత ఆర్థిక విధానాలు వీటిని మరింత వేగవంతం చేశాయి. ఫలితంగా సమాజంలో విలువల వలువలూడుతున్నాయి. వీటి ప్రభావం అన్ని రంగాలను ఆవహిస్తున్నది. కమ్యూనిస్టేతర పార్టీల ప్రభావాలు, పార్లమెంటరీ భ్రమలు ఎర్రజెండా శ్రేణుల మీద కూడా ఎంతోకొంత ప్రభావం చూపుతున్నాయి. అందుకే కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నప్పటికీ రాజకీయ క్షేత్రంలో బలహీనపడ్డారు. ఎన్నికల్లో ఉన్నత లక్ష్యాల కోసం కమ్యూనిస్టులు కృషి చేసినప్పటికీ వారితో కలిసి పోటీ చేసిన ఇతర పార్టీలకు మాత్రం చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వామపక్షాల ప్రతిష్టను వాడుకోవడమే తప్ప పొత్తుధర్మం పాటించలేదు. ఇది వారి సహజ వర్గనైజం. వామపక్షాల బాధ్యతాయుత ఎత్తుగడలు, ఇతర పార్టీల బాధ్యతా రహిత కుయుక్తుల మధ్య ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఆమేరకు వామపక్షాలకు నష్టం కూడా జరిగింది. సరళీకృత విధానాల నేపథ్యంలో ఓటు, సీటు, పదవి అన్నీ సరుకులుగా మారాయి. అవినీతి అన్ని రంగాలను ఆవహించింది. పార్టీ ఫిరాయింపులకు గౌరవస్థానం దక్కింది. వామపక్ష శ్రేణులకు ఈ పరిణామాలు కొత్త సవాలును విసురుతున్నాయి. ఎర్రజెండా పోరుబాట, సుందరయ్య స్ఫూర్తి వామపక్ష శ్రేణులకు కొత్త దారులు చూపుతున్నాయి.

కేంద్రంలో మోడీ సర్కార్ గానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ గానీ, నిన్నటిదాకా పాలించిన బీఆర్ఎస్ గానీ అవకాశవాదంతో పోటీపడుతున్నారు. ఏడాది కాలంగా లిక్కర్ కేసు, కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఇ-రేస్‌ల పేరుతో ఆరోపణలు, ప్రత్యారోపణలే తప్ప ప్రజాసమస్యలు వీరికి పట్టవు. మూసీప్రక్షాళన, హైడ్రా సమస్యలూ అంతే. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటు విషయంలో ఈ మూడు పార్టీలదీ ఒకే దారి. పర్యావరణానికి ప్రమాదం లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్న వామపక్షాలు, పర్యావరణవేత్తల సూచనలను ఈ మూడు పార్టీలూ ఖాతరు చేయలేదు. ప్రజా సమస్యలు వీరెవరికీ పట్టవు. వీరిమూలాలు ఒక్కటే కావటమే ఇందుకు కారణం. కంపెనీల్లో వీరికి నచ్చని మాట కనీస వేతనాలు. యజమానులకు ఇష్టం ఉండదు కదా. వ్యవసాయ కార్మికులు, కౌలురైతుల మాటలంటేనే వీరికి గిట్టదు. అసైన్డ్ భూములు వీరికి ఇష్టమైన భోజనం. వీరి దృష్టిలో కార్మిక చట్టాలు, శ్రామికుల హక్కులు అభివృద్ధికి ఆటంకాలు. సింగరేణి బొగ్గుబ్లాకులు, ఆర్టీసీలో విద్యుత్తు బస్సులు పెట్టుబడిదారులకు నైవేద్యం పెట్టగల ఇష్టమైన భక్తులు వీరు. పెట్టుబడి పాదాల దగ్గర పూజారి ఎవరన్నదే వీరి తగాదా. రాజకీయరంగంలో ఇది కుర్చీల కొట్లాట.

బడాబాబుల ప్రయోజనాలకు అంకితమైన ఈ పార్టీలు ఓట్లకోసం మాత్రం పేదలను మభ్యపెడుతున్నాయి. ఈ ప్రయత్నాల నుంచే ఓట్ల పథకాలు ఆవిర్భవి స్తున్నాయి. సంక్షేమ జపంలో పోటీ పడుతున్నాయి. పెరుగుతున్న ధరలు, మారుతున్న జీవితా వసరాలతో సరిపడని ఆదాయం జనాల్ని సతమతం చేస్తున్నా యి. సంక్షేమ పథకాల పేరుతో విసిరిన ఓట్ల పథకాలు పేదలకు కొంత ఊరటనిస్తున్నాయి. అందుకే ఆకర్షితులవుతున్నారు. ఈ బలహీనతే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలకు బలం చేకూర్చుతున్నది. తక్షణం ఊరటనిచ్చే పథకాలను వెదజల్లి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే వాగ్దానాలకు మాత్రం వీరు మొండిచేయి చూపుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ, పోడు భూములపై హక్కులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు లాంటి వాగ్దానాలు అటకెక్కాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఆరు గ్యారంటీలలో మౌలికమైన వాగ్దానాలన్నీ మరుగున పడుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీలు, ఇండ్లస్థలాలు, సాగుభూములు, కౌలురైతులు వంటి మాటలు పాలకుల నోట రావడంలేదు. బీఆర్ఎస్ పాలనలో పాలకులను అహంభావం ఆవరించింది. హక్కులంటే ఆగ్రహం కలిగించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారంటీగా చెప్పుకున్న కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చెప్పుల్లోనే అడుగులు పెట్టారు. రాజదండం తెచ్చి పార్లమెంటులో పెట్టిన కేంద్ర పాలకులకు రాచరికాలంటే ముద్దు. ప్రజాస్వామ్యం వారి దృష్టిలో పెనుముప్పు. హక్కులడిగినవారంతా వారి భాషలో దేశద్రోహులు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలన్న తేడాలేదు. కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అన్న వ్యత్యాసం లేదు. పెట్టుబడిదారులు, ఫామ్‌హౌస్ యజ మానుల పట్ల ప్రేమ, ప్రజల హక్కుల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాల పట్ల చిర్రుబుర్రులాడుతున్నారు. జనంలో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారులు పట్టించేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు.

## ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నేటికీ రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంబరాలు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 27 : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మొదలుపెట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చింతలపూడిలో గురుపట్లగూడెం సెంటర్లో బోసు బొమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్, అప్పటి వైసిపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల వద్దకు వెళ్లాలని ఉద్దేశంతో యువగలం పేరుతో రాష్ట్రమంతా అన్ని జిల్లాల్లో పట్నాలు గ్రామాలు తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని, అప్పటి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న, నిరంకుశ పాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, ఆ చైతన్యమే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయదుంబిక మోగించడం కారణమైందని అన్నారు.

అలాగే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇటీవల కాలంలో దావసులో పర్యటించి ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరంలో ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులే లక్ష్యంగా అక్కడ పెట్టుబడిదారులతో మాట్లాడి మన రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు తీసుకువచ్చి విధంగా వారిని ఒప్పించి, వారితో పాటు మంత్రి నారా లోకేష్ కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే అన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చి 7 నెలల లోపే ఇంత అభివృద్ధి జరగడం సంతోషంగా ఉందని అన్నారు. మొదటిసారి ఐటీ ని పరిచయం చేసి తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి సాటి చెప్పారని అన్ని రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్ర శ్రేయస్సు కొరకు, పోటీ పడ్డారు కానీ, చంద్రబాబు మాత్రమే రాష్ట్రం కోసం కాకుండా యావత్ దేశం తరపున దావస్తులు నాయకత్వం వహించారని, 20 లక్షలు ఉద్యోగులు కల్పించాలని లక్ష్యంగా, ఎముకలను కొరికే శాలిని సైతం లెక్కచేయకుండా, రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం దావోస్ నడివీధుల్లో సీఎం చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పడిన శ్రమ సత్ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు.

మైక్రోస్టాప్ అధినేత బిల్ గేట్స్ టాటా చైర్మన్ చంద్ర శేఖ రన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ మెచ్చుకోవడంలో రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం జరిగిందని. విజన్ 2047 విజయాన్ని సూచిస్తుంది అన్నారు. టి సి ఎస్ బి పి సి ఎల్ రిలయన్స్ గ్రీన్ కో అర్సనాలర్ మిట్టల్ లిప్స్ అండ్ స్టీల్ పీపుల్ టేక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని రాష్ట్రంలోనే యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. ఒక్క జాంకాలతోనే అర్సలర్ మిట్టల్ మరియు లిప్టన్ స్టీల్ కంపెనీలతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్లు పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్కు దక్కిందని అన్నారు. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల కొరకే పలుమార్లు మంత్రులను కలుస్తున్నానని నియోజకవర్గ అభివృద్ధి తో పాటు గృహ నిర్మాణ సమస్యలను సకాలంలో పూర్తి చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## సంవత్సరం లోగా పార్మసిటి లో మత్స్యకారులకి ఉద్యోగాలు కల్పిస్తా: ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు




తొలి అడుగు, పరవాడ, జనవరి 27 : పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో పలు ప్రాంతాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మపాలెం బహిరంగ సభలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ 2012 సంవత్సరంలో పోరాడిన సాధించిన ఉద్యోగాలు నేటికీ ఇవ్వడం లేదు అని స్థానిక సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుకెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే ఒక సంవత్సరం లోగా పార్మసిటి లో మత్స్యకారులకి ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు.

అలాగే సముద్రతీరంలో మినీ జెట్టి , సమ్మంగిపాలెం గ్రామంలో కల్యాణం మండపం. అలాగే మత్స్యకారులకి రావలసిన సంక్షేమ కార్యక్రమాలు అన్నికూడ శరవేగంగా నేను అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పిటిసి పైలా జగన్నాథరావు ,మాజీ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు , ముత్యాలమ్మపాలెం సర్పంచ్ ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి ,పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సూజాత ముత్యాలు , రావాడ సర్పంచ్ మోటారు సన్యాసి నాయుడు ,ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు , తెదేపా మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా , జనసేన పార్టీ కార్యదర్శి బూగిడి రామాగోవిందరావు ,తానాం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ , ఎన్టీపీసి సీజీఎం ఎన్టీపీసి ఆధికారులు, మండల రెవెన్యూ అధికారి అంబేద్కర్ ,మరియు గ్రామ నాయకులు , ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి, కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,వార్డు మెంబరులు ,సూరాడ పెంటయ్య, అర్జిల్లి ప్రకాష్ ,ఒలిశెట్టి పోల్లమ్మ తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ఫోకస్ స్టేట్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



తొలి అడుగు, పరవాడ, జనవరి 27 : నిజాన్ని నిర్భయంగా ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిష్పక్షపాతంగా వార్త కథనాలు ప్రజలకు అందిస్తున్న ప్రజా ఫోకస్ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను

పరవాడ మండలం లంకెలపాలెం లో నాలుగు కోట్ల రూపాయల తో శంకుస్థాపనలు,ప్రారంభోత్సవములు, హైస్కూల్లో లుపిన్ కంపెనీ వారు ఏర్పాటు చేసిన షెల్టరు ప్రారంభోత్సవము కార్యక్రమాన్నికి విచ్చేసిన సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతులు మీదుగా ప్రజా ఫోకస్ క్యాలండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజా ఫోకస్ దినపత్రికలో ప్రతి అక్షరం ప్రజలు పక్షాన నిష్పక్షపాతంగా వార్తా కథనాలు వ్రాయాలని ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వార్తా కథనాలు ప్రచురించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు,పరవాడ జనసేన పార్టీ ఇన్ చార్జి పంచకర్ల ప్రసాద రావు, విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లాల కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు,జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఇ.భోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాస్ కాసులు,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, 85 వ వార్డు జనసేన పార్టీ నాయుకురాలు గొన్నా రమాదేవి,79 వార్డు యువ నాయుకులు సుందరపు శ్రీనివాస్, లంకెలపాలెం 79 వ వార్డు జనసేన నాయకుడు సర్వసిద్ధి సన్యాసిరావు,79 వ వార్డు అధ్యక్షులు శివ, పరవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పబ్లిక్ వ్యూ దినపత్రిక ఎడిటర్ సి.ఎచ్.లోకేష్,ఇన్నర్ వ్యూ ఎడిటర్, రియా పౌండేషన్ చైర్మన్ ఎండి రాజు,పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభమైన ఫైర్ వాటర్ నియో



తొలిఅడుగు డెస్క్: ఇప్పటికే హైటెక్ సిటీ, మియాపూర్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రీమియం ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ ఫైర్ వాటర్ నియో తమ తాజా రెస్టారెంట్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద ప్రారంభించింది. ఈ బార్, కిచెన్ భారతీయ, అంతర్జాతీయ వంటకాలతో పాటుగా వైవిధ్యమైన కాక్‌టైల్ మెనూ అందించనుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. దాదాపు 150 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ రెస్ట్రో బార్‌లో 120 సీటర్ల మల్టీపర్పస్ హాల్ కూడా ఉంది. ఫైర్ వాటర్‌లో లగ్జరీ, సమకాలీన గ్లోబల్ కంఫర్ట్ ఫుడ్‌ను తీసుకువస్తున్నామన్న విష్ణు వర్ధన్ రెడ్డి, యూరోపియన్, ఇండియన్ వంటకాలను అందించనున్నామన్నారు. 2013లో తమ తొలి రెస్టారెంట్ హైదరాబాద్‌లో ప్రారంభమైందన్న ఆయన అసాధారణ భోజన అనుభవాలను నగరవాసులకు అందించడంతో పాటుగా అతిథులకు ఎన్నటికీ నిలిచిపోయే అనుభవాలను తాము సృష్టిస్తున్నామన్నారు. తమ బార్ అండ్ కిచెన్‌లో కాక్‌టైల్స్ ఓ కాన్వాస్‌లా రూపొందిస్తామంటూ ప్రతి కాక్‌టైల్‌నూ కళాత్మకంగా రూపొందిస్తామన్నారు. స్థానికతకు పెద్దపీట వేస్తూనే అంతర్జాతీయ రుచులను వీటిలో అందిస్తామన్నారు. చింతపండు కాస్త జోడించి, అసలైన తెలంగాణా రుచులను అందించేలా 'పోలా, అదిరిపోలా', నిమ్మ, తేనె తో పాటుగా చాయ్%-%స్పైస్డ్ బోర్బన్‌తో చేసిన 'వీడు మగాడురా బుజ్జి' వంటి ప్రాంతీయ కాక్‌టైల్స్‌తో పాటుగా పికెల్ టికెల్, స్మోకీ మనహటన్ వంటి సిగ్నేచర్ డ్రింక్స్ కూడా అందిస్తున్నామన్నారు.

## టిక్‌టాక్ కొనుగోలు రేసులో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ కంపెనీ




తొలిఅడుగు డెస్క్: టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. అమెరికాలో చైనా సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ వ్యాపారాన్ని కొనేందుకు చాలామందే పోటీపడుతున్నారు. ఈ జాబితాలో ప్రఖ్యాత అమెరికా కంపెనీలు, బిలియనీర్లతో పాటు ఒక విఖ్యాత యూట్యూబర్ కూడా ఉన్నాడు. ఆ వివరాలు తెలియాలంటే ఈ కథనాన్ని చదవాల్సిందే. టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. టిక్‌టాక్‌కు కొత్త సీఈఓగా అవకాశం లభిస్తే తాను సంతోషిస్తానన్నారు.ఒక ప్రైవేట్ జెట్‌లో కూర్చుని మిస్టర్ బీస్ట్ ఈ కామెంట్స్ చేశారు. మిస్టర్ బీస్ట్ ప్రపంచంలోని టాప్ యూట్యూబర్లలో ఒకరు. ఆయన యూట్యూబ్ ఛానల్‌కు కోట్లాది మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఆయన పోస్ట్ చేసే ఒక్కో వీడియోకు కోట్లాది వ్యూస్ వస్తుంటాయి. మిస్టర్ బీస్ట్ తన కొత్త ఫాలోవర్లలో పలువురిని ఎంపిక చేసి లక్షలాది రూపాయల ప్రైజులు ఇస్తుంటారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం డొనాల్డ్ ట్రంప్‌కు భారీగా విరాళాలను మస్క్ ఇచ్చారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అమెరికా ప్రభుత్వంలోని గవర్నమెంట్ ఎఫిషియెన్సీ విభాగం (డోజ్) సారథిగా మస్క్ నియమితులు అయ్యారు. ట్రంప్‌కు సన్నిహితుడు కావడంతో మస్క్‌కే టిక్‌టాక్‌ను అమ్మేయాలని చైనా ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే మస్క్ చేతిలో ఎక్స్ (ట్విట్టర్) ఉంది. దానికి టిక్‌టాక్ తోడైతే .. అపర కుబేరుడు మస్క్ సోషల్ మీడియా వ్యాపారం మరింత జోరును అందుకుంటుంది. ఒరాకిల్.. ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ కంపెనీ. ఇది మొదటి నుంచీ ట్రంప్ బాగా మద్దతు అందిస్తోంది. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ఒకరు. టిక్‌టాక్ కంపెనీ ప్రధాన సర్వర్ ప్రొవైడర్‌లలో ఒరాకిల్ కంపెనీ ఒకటి. బిలియన్ల కొద్దీ టిక్‌టాక్ వీడియోలను స్టోర్ చేసేది ఒరాకిల్ కంపెనీ డేటా సెంటర్‌లోనే. అందుకే తాము సైతం టిక్‌టాక్‌ను కొనేందుకు రెడీ అని ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ప్రకటించారు. తమకు సొంత డేటా సెంటర్లు, సర్వర్ల వ్యవస్థలు ఉన్నందున.. టిక్‌టాక్ నిర్వహణ చాలా ఈజీని అని ఆయన వెల్లడించారు. టిక్‌టాక్ పూర్తి బ్యాన్ చేయడం కంటే, తమ లాంటి కంపెనీకి ఇస్తే బెటర్ అని లారీ ఎలిసన్ వాదిస్తున్నారు. టిక్‌టాక్‌పై అమెరికాలో బ్యాన్ పడకుండా ఆపిన వ్యక్తుల్లో ఈయన కూడా ఉన్నారట. ఒకవేళ టిక్‌టాక్ బ్యాన్ అయితే, దాని నుంచి వచ్చే సర్వర్ల నిర్వహణ ఆర్డర్ ఆగిపోతుందని ఒరాకిల్ కంపెనీ పెద్దలకు బాగా తెలుసు. టిక్‌టాక్ పేరెంట్ కంపెనీ బైట్‌డాన్స్ చైనా కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. అమెరికాలోని టిక్ టాక్ వ్యాపారాన్ని ఏదైనా అమెరికా కంపెనీకి అమ్మేయాలని ఓ కోర్టు ఆదేశాలిచ్చింది. దీనికి ఈ ఏడాది జనవరి 19 వరకు గడువు ఇచ్చింది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే ఇందుకోసం టిక్‌టాక్‌కు 75 రోజుల గడువు ఇస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను విడుదల చేశారు. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 10లోగా టిక్‌టాక్ అమెరికా వ్యాపారాన్ని అమ్మేయాలి. దాని 50 శాతం యాజమాన్య హక్కులు అమెరికా కంపెనీకే ఉండాలని ట్రంప్ స్పష్టం చేశారు. దీన్ని ఎవరు కొంటారో వేచిచూడాలి.

## టాప్ 10లో నాలుగు సంస్థల ఎంక్యాప్ రూ. 1.25 లక్షల కోట్లు హాంఫట్

తొలిఅడుగు డెస్క్ దలాల్ స్ట్రీట్‌లో మదుపరులల్లో బలహీన సెంటిమెంట్ల నేపథ్యంలో క్రితం వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్ 10 సంస్థల్లో నాలుగు సంస్థలు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ. 125397.45 కోట్లు కోల్పోయాయి. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయింది. క్రితం వారం బిఎస్ఇ ఇండెక్స్ సెన్సెక్స్ 428.87 పాయింట్లు (0.55 శాతం), ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ 111 పాయింట్లు (0.47 శాతం) నష్టపోయాయి. మార్కెట్‌లో సానుకూల పరిస్థితులు నెలకొన్నా ఈక్విటీ మార్కెట్లు పుంజుకోలేకపోయాయి. ఫలితంగా వరుసగా మూడవ వారం ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిసిందని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ రీసర్చ్ హెడ్ సంతోష్ మీనా తెలిపారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 74969.35 కోట్లు నష్టపోయి రూ. 1685998.34 కోట్లకు చేరుకున్నది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఎంక్యాప్ రూ. 21251.99 కోట్ల పతనంతో రూ.9472.06 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) ఎంక్యాప్ రూ. 17626.13 కోట్లు కోల్పోయి రూ. 664304.09 కోట్ల వద్ద నిలిచింది. ఐసిఐసిఐ బ్యాంక్ ఎంక్యాప్ రూ. 11549.98 కోట్ల నష్టంతో రూ. 853945.19 కోట్లకు పరిమితమైంది. మరొక వైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 24934.38 కోట్ల వృద్ధితో రూ. 778612.76 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎంక్యాప్ రూ. 9828.08 కోట్లు పుంజుకుని వృద్ధితో రూ. 1261627.89 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎంక్యాప్ రూ. 9398.89 కోట్ల వృద్ధితో రూ. 936413.86 కోట్ల వద్ద నిలిచింది. టిసిఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9262.3 కోట్లు పెరిగి రూ. 1501976.67 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌యుఎల్ ఎంక్యాప్ రూ. 3442.15 కోట్లు వృద్ధి చెంది రూ. 556594.67 కోట్లకు చేరుకుంది. ఐటిసి ఎంక్యాప్ రూ. 1689.08 కోట్ల లబ్ధితో రూ. 552392.01 కోట్ల వద్ద ముగిసింది.

## హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ యొక్క కొత్త ప్రచారం

తొలిఅడుగు డెస్క్: హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటి, కుటుంబాలను నిర్మించడంలో మరియు వారి భవిష్యత్తును భద్రపరచడంలో తల్లిదండ్రుల విలువల శాశ్వత పాత్రను నొక్కి చూపించే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం కదిలే కథా ప్రసంగంతో, ప్రేమ, గౌరవం, పట్టుదల మరియు స్వాతంత్ర్యం వంటి విలువలు ఎలా శాశ్వతమైన బంధాలను ఏర్పరుస్తాయో, అడ్డంకులను అధిగమించడంలో ఎలా కీలకమవుతాయో ఆకర్షణీయంగా చూపిస్తుంది.హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సాపేక్షమైన మరియు స్ఫూర్తిదాయకమైన ప్రకటన చిత్రాలను రూపొందించడంలో పేరుపొందింది, మరియు ఈ తాజా ప్రచారం ఓ కొత్త దృష్టికోణాన్ని తీసుకువస్తుంది. మారుతున్న ప్రపంచంలో, తల్లిదండ్రుల బోధనలు పిల్లలకు మార్గదర్శక దిక్సూచిగా ఎలా పనిచేస్తాయో ఈ ప్రచారం నొక్కి చెబుతుంది. ఇది విశ్వాసం మరియు సమగ్రతతో అవరోధాలను అధిగమించడంలో పిల్లలకు ఎలా సహాయపడుతుందో విశదీకరిస్తుంది.ఈ ప్రచారం ప్రధానంగా ఇద్దరు సోదరుల కథ, వారి కనిపించే సంబంధానికి మించినది, బదులుగా, వారి తల్లిదండ్రులు అందించే భాగస్వామ్య విలువలలో పాతుకుపోయింది. తోబుట్టువుల స్నేహం యొక్క సాధారణ క్షణం బలమైన విలువలను పెంపొందించడం మరియు సురక్షితమైన భవిష్యత్తు కోసం ఆర్థిక ప్రణాళికతో వాటిని పూర్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను భావోద్వేగ రిమైండర్‌గా మారుస్తుంది. "భారతీయ పెంపకం ఎల్లప్పుడూ కుటుంబ విలువలు మరియు ఐక్యతలో పాతుకుపోయింది. ఇద్దరు సోదరుల ఈ ప్రత్యేకమైన మరియు హృదయపూర్వకమైన కథ, ఒక కుటుంబంలో అందించిన విలువలు వర్తమానాన్ని మాత్రమే కాకుండా తరువాతి తరం భవిష్యత్తును కూడా ఎలా రూపొందిస్తాయో చూపించే భావోద్వేగ ప్రయాణానికి ప్రేక్షకులను తీసుకువెళు తుందిబీ హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సందేశం-సర్ ఉటా కే జియో కోసం సంపూర్ణంగా జీవం పోస్తోంది," అని మిస్టర్. విక్రమ్ పాండే, చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, లియో బర్నెట్ సౌత్ ఆసియా తెలిపారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# పాన్ ఇండియాగా 'వెంకటలచ్చిమి'..



తొలిఅడుగు, సినిమా 'ఆర్ఎక్స్ 100' సినిమాతో యూత్ గుండెల్లో సెగలురేపి, 'మంగళవారం' మూవీతో మనసు దోచుకున్న బ్యూటీ పాయల్ రాజ్‌పుత్.. ఈ సారి పాన్ ఇండియా సినిమాతో రాబోతోంది. 6 భాషల్లో 'వెంకటలచ్చిమి'గా ఎంట్రీ ఇవ్వబోతోంది. రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మాతలుగా, డైరెక్టర్ ముని దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న 'వెంకటలచ్చిమి' మూవీ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ముని మాట్లాడుతూ.. "వెంకటలచ్చిమి'గా కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతారనిపించింది. పాన్ ఇండియా సినిమాగా తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో తెరకెక్కిస్తున్నాం. గిరిజన అమ్మాయి యాక్షన్ రివెంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించడం ఖాయం" అని అన్నారు. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ.. "మంగళవారం' సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నాను. డైరెక్టర్ ముని 'వెంకటలచ్చిమి' కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ సినిమా తర్వాత నా పేరు 'వెంకటలచ్చిమి'గా స్థిరపడిపోతుందేమో అన్నంతగా బలమైన సబ్జెక్టు ఇది. నా కెరీర్‌కు నెక్స్ లెవెల్‌గా ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిలిచిపోతుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.

# 'జన నాయగన్'గా దళపతి విజయ్

తొలిఅడుగు, సినిమా తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ చేస్తు న్న చివరి సినిమా మీద అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. దళపతి 69 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని ప్రారంభించారు. ఈ సినిమాను కెవిఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున నిర్మిస్తోంది. హెచ్. వినోద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. జన నాయగన్ అనే టైటిల్‌తో దళపతి విజయ్ చివరి చిత్రం రాబోతోంది. ఈ టైటిల్ పోస్టర్‌లో దళపతి విజయ్ ఎంతో స్మార్ట్‌గా కనిపిస్తున్నారు. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఈ పోస్టర్‌లోని సెల్ఫీకి, ఆ టైటిల్‌కి న్యాయం చేసినట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రంతోనే దళపతి విజయ్ సినీ జర్నీ ముగుస్తుంది. దీంతో ఓ శకం ముగిసినట్టు అవుతుంది. ఈ మూవీ విజయ్‌కి ఫేర్ వేల్‌గా ఉండబోతోంది. అభిమానులు ఈ సినిమాను గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. ఇక ఈ మూవీ టైటిల్ అర్థం అందరికీ తెలిసిందే. జన నాయకుడు.. పీపుల్స్ లీడర్.. ప్రజా నాయకుడు అని అర్థం వస్తుంది. ఇన్నేళ్లలో విజయ్ చేసిన సేవా కార్యక్రమాలు, సినీ పరిశ్రమలో సాధించిన విజయాలకు చిహ్నంగా ఈ టైటిల్ ఉంది. ఈ చిత్రంతో అనిరుధ్ మరోసారి తన సంగీతంతో విజయ్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు సిద్ధంగా ఉన్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని వెంకట్ కే నారాయణ నిర్మిస్తున్నారు.





# పెళ్లి పై జాన్వీ కపూర్ చెల్లి కామెంట్స్..

తొలిఅడుగు, సినిమా అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ ఆల్రెడీ హీరోయిన్ గా దూసుకుపోతుంది. బాలీవుడ్, టాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. పెళ్లి చేసుకొని తిరుపతిలో సెటిల్ అవ్వాలని, ముగ్గురు పిల్లల్ని కనాలని, రోజూ అరిటాకులో తినాలని, రోజూ గోవిందా నామాలు వినాలని తన కోరికలు చెప్పుకొచ్చింది. శ్రీదేవి వల్ల జాన్వీకి తిరుపతి అంటే అమితమైన ప్రేమ ఏర్పడింది.తాజాగా జాన్వీ చెల్లి ఖుషి కపూర్ కూడా తన పెళ్లి గురించి మాట్లాడింది. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఖుషి కపూర్ మాట్లాడుతూ.. నాకు కూడా పెళ్లి గ్రాండ్ గా చేసుకోవాలని ఉంది. చిన్నప్పటి నుంచే పెళ్లిపై గౌరవం ఉంది. మా అక్క చెప్పినట్టే నాకు కూడా తిరుపతిలోనే పెళ్లి చేసుకోవాలని ఉంది. నేను ముంబైకి చెందిన అమ్మాయిని అయినా తిరుపతి అంటే ఇష్టం. మా పెళ్లి తర్వాత కూడా మా నాన్న బోనికపూర్ ని మాతోనే ఉండాలని అనుకుంటున్నాను. నా భర్త, ఇద్దరు పిల్లలు, పెంపుడు కుక్కలతో కలిసి ఉండాలి అని చెప్పింది. దీంతో అక్క చెల్లెల్లు ఇద్దరికీ పెళ్లి మీద బాగానే కలలు ఉన్నాయి అని అనుకుంటున్నారు. మరి ఈ భామలు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారో చూడాలి. ఇక ఖుషి కపూర్ ది ఆర్చీస్ అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. త్వరలో లవ్ యాపా అనే సినిమాతో రాబోతుంది. జాన్వీ లాగే ఖుషి తెలుగులోకి ఎంట్రీ ఎప్పుడిస్తుందో చూడాలి.

# చరణ్ మూవీలో శివరాజ్ కుమార్..?



తొలిఅడుగు, సినిమా బుచ్చిబాబు సన తన మొదటి చిత్రం ఉప్పెనతోనే ప్రేక్షకులను మెప్పించి, ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో రూపొందనున్న =జ16 సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. బుచ్చిబాబు సన తన మొదటి చిత్రం ఉప్పెనతోనే ప్రేక్షకులను మెప్పించి, ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అతని దర్శకత్వ శైలి, భావోద్వేగాల ప్రదర్శన ఈ సినిమాపై మరింత ఆసక్తి పెంచుతోంది. ఈ సినిమా కోసం బుచ్చిబాబు భారీ క్యాస్ట్ �« క్రూ ను రంగంలోకి దింపుతున్నట్లు వినికిడి. ఈ సినిమా కోసం బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్‌ను కీలక పాత్ర కోసం సంప్రదించారని, ఆయన కథ వినిపించగానే ఓకే చెప్పినట్లు సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటించబోతుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నట్లు ఫిలిం సర్కిల్లో చక్కర్లు కొనసాగుతున్నాయి. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుందని అంటున్నారు. ఇప్పటికే షూటింగ్ మొదలుపెట్టిన మేకర్స్.. హైదరాబాద్ శివారు ప్రాంతంలో తదుపరి షెడ్యూల్‌కి సంబంధించిన సెట్ వర్క్ జరుగుతోంది. అనుకున్నదాని కంటే వారం రోజులు ముందుగానే సెట్ వర్క్ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. దాంతో ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభం కావాల్సిన కొత్త షెడ్యూల్‌ను వారం ముందుగానే అంటే జనవరి చివరి వారంలో ప్రారంభించాలని నిర్ణయించారు.

# టీమిండియా జైత్రయాత్ర



తొలిఅడుగు డెస్క్ : మహిళల అండర్19 టి20 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా నాలుగో విజయం సాధించింది. ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 8 వికెట్ల తేడాతో జయకేతనం ఎగుర వేసింది. భారత బౌలర్లు మరోసారి అద్భుత బౌలింగ్‌తో జట్టును గెలిపించారు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 64 పరుగులు మాత్రమే చేసింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెన్త్‌తో బౌలింగ్ చేస్తూ బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశారు. వైష్ణవి శర్మ మరోసారి అద్భుత బౌలింగ్‌తో అలరించింది. పొదుపుగా బౌలింగ్ చేయడమే కాకుండా వరుస క్రమంలో వికెట్లను తీస్తూ ప్రత్యర్థి టీమ్ బ్యాటర్లను హడలెత్తించింది. వైష్ణవి శర్మ చిరస్మరణీయ బౌలింగ్‌ను కనబరచడంతో బంగ్లాదేశ్ తక్కువ స్కోరుకే పరిమితం కాక తప్పలేదు. భారత బౌలర్లలో వైష్ణవి మూడు, షబ్నమ్, జోషిత,త్రిష తలో వికెట్ పడగొట్టారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 7.1 ఓవర్లలోనే కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. తెలుగు అమ్మాయి గొంగడి త్రిష అద్భుత బ్యాటింగ్‌తో జట్టును గెలిపించింది. బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న త్రిష 31 బంతుల్లో 8 ఫోర్లతో 40 పరుగులు చేసి టీమ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. సానికా చాల్కే 11(నాటౌట్) తనవంతు పాత్ర పోషించింది. భారత్ తన తర్వాతి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో తలపడుతుంది.

## సూపర్ స్టార్ దొరికాడు

### మూడు ఫార్మాట్లలో అవకాశం కల్పించాలి



తొలిఅడుగు, ఢిల్లీ : సాహసోపేతమైన ఇన్నింగ్స్ తిలక్ వర్మ ఆడడంతో రెండో టీ20లో భారత జట్టు ఘన విజయం సాధించింది. 166 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు 19.2 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి ఛేదించింది. తిలక్ వర్మ 72 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. తిలక్ వర్మను భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ప్రశంసించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో గొప్ప పరిపక్వత సాధించారన్నారు. టీమిండియాకు గొప్ప బ్యాట్స్‌మెన్ దొరికాడని, తిలక్ టీ20 ప్లేయర్ మాత్రమే కాదని, మూడు ఫార్మాట్ ఆడే సత్తా ఉందని అంబటి రాయుడు మెచ్చుకున్నారు. తిలక్‌పై మేనేజ్‌మెంట్, కెప్టెన్, కోచ్ పెట్టుకున్న నమ్మకానికి న్యాయం చేశాడని పేర్కొన్నారు. గత నాలుగు ఇన్నింగ్స్‌లలో గొప్పగా రాణించాడని కొనియాడారు. ప్రతి ఫార్మాట్‌కు తిలక్‌కు అవకాశాలు ఇవ్వడంతో మద్దతుగా నిలవాలని సలహా ఇచ్చాడు. హైదరాబాద్‌కు ఆడుతున్నప్పటి నుంచి తిలక్ వర్మ ఆటను చూస్తున్నానని వివరణ ఇచ్చారు. అతడు సూపర్ స్టార్ క్రికెటర్‌గా ఎదుగుతాడన్నారు. మూడో టీ20 మ్యాచ్ జనవరి 28న రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగనుంది. ఐదు టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని చూస్తుందన్నారు.

# సిన్నర్.. మళ్లీ విన్నర్



తొలిఅడుగు, ఆస్ట్రేలియా : టాప్ సీడ్ జానిక్ సిన్నర్ అంచనాలను నిలబెట్టుకున్నాడు. వరుసగా రెండో ఏడాదీ ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో సిన్నర్ (ఇటలీ) 6-3, 7-6 (4) 6-3తో రెండో సీడ్ అలెగ్జాండ్ జ్వెరేవ్ (జర్మనీ)ని చిత్తు చేశాడు. తద్వారా 23 ఏళ్ల సిన్నర్.. 1992-93లో జిమ్ కొరియర్ తర్వాత పిన్న వయస్సులో వరుసగా రెండుసార్లు మెల్‌బోర్న్ పార్క్ విజేతగా నిలిచిన రికార్డును అందుకున్నాడు. మరోవైపు మూడో గ్రాండ్‌స్లామ్ ఫైనల్లోనూ జ్వెరేవ్‌కు ఓటమి తప్పలేదు. ఇంతకుముందు 2020 యూఎస్ ఓపెన్, 2024 ఫ్రెంచ్ ఓపెన్ తుదిపోరులో జర్మనీ ఆటగాడికి నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ పోరులో నెం.1, నెం.2 సీడెడ్‌లు తలపడడం 2019 తర్వాత ఇదే తొలిసారి. ఆ సంవత్సరం నెం.1 నొవాక్ జొకోవిచ్ కూడా వరుస సెట్లలో నెం.2 రఫెల్ నదాల్‌ను ఓడించడం గమనార్హం. 2024 ప్రారంభం నుంచి సిన్నర్ ఐదు ప్రధాన టోర్నీలలో మూడింటిలో టైటిళ్లు కైవసం చేసుకున్నాడు. ఇందులో నిరుటి యూఎస్ ఓపెన్ కూడా ఉంది. ఇక ఈ సమయంలో జానిక్ గెలుపోటముల రికార్డు 80-6కాగా మొత్తం తొమ్మిది టోర్నీలలో విజేతగా నిలిచాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్ సహా గత 21 మ్యాచ్‌ల్లో వరుస విజయాలు సాధిస్తూ వచ్చాడు. ఇంకా..ఓపెన్ ఎరా (1968లో ప్రారంభం)లో.. కెరీర్ ఆరంభంలో ఆడిన 3 గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లోనూ నెగ్గిన ఎనిమిదో ఆటగాడిగా జానిక్ చరిత్ర సృష్టించాడు. మ్యాచ్ ప్రారంభం నుంచే జానిక్ సిన్నర్ జోరు కనబర్చాడు. అద్భుతమైన పవర్, నెట్ ప్లేతో జ్వెరేవ్‌ను బెంబేలెత్తించాడు. అయితే రెండో సెట్లో జ్వెరేవ్ కొంతమేర సిన్నర్‌ను ప్రతిఘటించాడు. ఇక..కోర్టు నలుమూలలనుంచి షాట్లు సంధించిన జానిక్ సులువుగా మొదటి సెట్ నెగ్గాడు. జ్వెరేవ్ పుంజుకొని పోరాడడంతో రెండో సెట్ ఉత్కంఠ భరితమైంది. రెండో సెట్‌లో ఓ దశలో జ్వెరేవ్ 5-4తో ముందంజలో నిలిచాడు. కానీ తేరుకున్న సిన్నర్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 5-5తో స్కోరు సమం చేయడంతోపాటు సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించాడు. టైబ్రేకర్‌లో తిరుగులేని స్థితిలో నిలిచి సెట్‌ను చేజిక్కించుకున్నాడు. అదే ఊపుతో మూడో సెట్‌లో మ్యాచ్‌లో జయకేతనం ఎగుర వేశాడు. 2 గంటల 42 నిమిషాల ఈ మ్యాచ్‌లో జ్వెరేవ్ 12 ఏస్‌లు సంధించగా, జానిక్ ఆరింటికే పరిమితమయ్యాడు. ఇద్దరూ చెరో రెండు డబుల్‌ఫాల్ట్‌లు చేయగా, విన్నర్లలో ప్రత్యర్థి (25)పై జానిక్ (32) ఆధిక్యం చూపాడు.

# కెప్టెన్సీ వద్దన్న కింగ్ కోహ్లీ



తొలిఅడుగు, ఢిల్లీ : టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ చాన్నాళ్ల తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. రంజీ ట్రోఫీలో భాగంగా కోహ్లీ ఢిల్లీ జట్టుకు ప్రాతినిధ్యం వహించబోతున్నాడు. ఢిల్లీ జనవరి 30 నుంచి రైల్వేస్‌తో తన చివరి లీగ్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే మెడ నొప్పి కారణంగా సౌరాష్ట్రతో జరిగిన మొదటి మ్యాచ్‌కు కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. ఇప్పుడు అతను పూర్తిగా ఫిట్నెస్ సాధించినట్లు బీసీసీఐ పేర్కొంది. దీంతో విరాట్ రంజీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. కోహ్లీపై ఉన్న అభిమానం కారణంగా ఢిల్లీ క్రికెట్ బోర్డు కోహ్లీకి సారధ్య బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకుంది. కానీ కోహ్లీ ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని అనుకున్నాడు. కెప్టెన్సీ పగ్గాలు చేపడితే తన ఆటకు ఆటంకం కలిగే అవకాశం ఉందని కింగ్ భావించి కెప్టెన్సీని సున్నితంగానే తిరస్కరించినట్లు సమాచారం. మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే రంజీలోకి ప్రవేశించాడు. కానీ శర్మ ఆటలో ఎలాంటి మార్పు కనిపించలేదు. జమ్మూకశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో హిట్‌మాన్ తొలి ఇన్నింగ్స్‌లో 3 పరుగులకే అవుట్ అయ్యాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో రోహిత్ 2 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 28 పరుగులు చేశాడు. ఓ దశలో రోహిత్ బ్యాటింగ్ చూసి ఫ్యాన్స్ తబ్బిబ్బైపోయారు. కానీ రోహిత్ మరోసారి నిరాశపరుస్తూ 28 పరుగులకే ఇన్నింగ్స్ ముగించేశాడు.ఇకపోతే విరాట్ కోహ్లీ కూడా బ్యాడ్ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో విరాట్ ప్రదర్శన తీవ్రంగా నిరాశపరిచింది. పెర్త్ వేదికగా సెంచరీ చేసినప్పటికీ ఆ దూకుడును కొనసాగించలేకపోయాడు. 5 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చేజారడానికి రోహిత్, కోహ్లీలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు కీలక ఆదేశాలిచ్చింది. అంతర్జాతీయ ఆటగాళ్లందరూ దేశవాళీలో పాల్గొనాలని తేల్చి చెప్పింది. దీంతో కోహ్లీ, రోహిత్ దాదాపు పదేళ్ల తర్వాత రంజీలో ఆడేందుకు సిద్ధమయ్యారు. విరాట్.. రోహిత్ శర్మతో పాటు రిషబ్ పంత్, రవీంద్ర జడేజాతో సహా దాదాపు అందరు స్టార్ క్రికెటర్లు ప్రస్తుతం రంజీ ఆడుతున్నారు.